తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ మంగళవారం 30 - 06 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి 



## కేసీఆర్, బీఆర్ఎస్ అంటే..

# భయమేందో రేవంత్‌రెడ్డి మాటల్లోనే కనిపిస్తోంది

### మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి

- మూసీ కంటే సీఎం రేవంత్‌రెడ్డిదే కంపునోరు
- రేవంత్ భాషను చూసి కుక్కలు కూడా సిగ్గుపడుతున్నాయి
- బీఆర్ఎస్ నాయకులను తిడితే ప్రజలకు ఒరిగేదేమిటి
- రైతాంగ సంక్షేమంపై ఆలోచిస్తే బాగుంటుంది

ప్రజావారధి/మోత్కూరు

కేసీఆర్ అన్నా..బీఆర్ఎస్ అన్నా ఆ భయమేందో సీఎం రేవంత్ రెడ్డి మాటల్లోనే కనిపిస్తొందని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ సభ పెట్టినా సీఎం హెూదాలో ఉన్న రేవంత్‌రెడ్డి ఓ వీధి రౌడీలా తొక్కుతా, నరుకుతా అని మాట్లాడటం బాధాకరమని, రేవంత్‌రెడ్డి భాష చూసి వీధి కుక్కలు కూడా సిగ్గుపడుతున్నాయని విమర్శించారు. మూడేండ్లుగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న భాషను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, మీ బూతు భాషకు మీ నాయకులు, కార్యకర్తలు చప్పట్లు కొట్టొచ్చేమోగాని మీ భాష మారకపోతే తెలంగాణ ప్రజలు చెప్పులతో కొట్టేరోజు వస్తుందని హెచ్చరించారు. జిల్లా మంత్రిని, పార్టీ అధ్యక్షుని మధ్య సఖ్యత కుదర్చలేక, నీ మీటింగ్‌కు పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే రాకపోవడంతో ఏం మాట్లాడాలో అర్థంకాక పిచ్చి పట్టినట్టు బీఆర్ఎస్ నాయకులను తిడితే అంతకు పదిరెట్లు మేం కూడా తిట్టగలమన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై సీఎం నోరు పారేసుకుంటే ప్రజలకు ఒరిగేదేమిటని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని, సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నారని, మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు చేసిన మేలేమిటో, ఇచ్చిన నిధులేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన చిల్లర భాషను ప్రజలు గమనిస్తున్నారని, సీఎం బాగు చేస్తానంటున్న మూసీ కంటే ఆయన నోరే ఎక్కువ కంపు కొడుతుందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక, రైతాంగానికి చేసిందేమి లేక రేవంత్‌రెడ్డికి మూడేళ్లు కేసీఆర్‌ను, బీఆర్ఎస్ నాయకులను తిట్టడంతోనే సరిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులను తిట్టడం మానుకుని ఇప్పటికైనా రైతాంగ సంక్షేమం, ఆరు గ్యారెంటీల అమలు, రాష్ట్ర అభివృద్ధిపై ఆలోచిస్తే బాగుంటుందన్నారు.